# రాస్ అచార్య రంగా కృషి విజ్ఞాన కేంద్రము , తిరుపతి

## వివిధ పంటల్లో కలుపు యాజమాన్యం

కలుపు మొక్కలు ప్రధాన పంటలతో పాటు పెరుగుతూ మొక్కలకు అందవలసిన పోషకాలకు మరియు నీటికోసం పోటీపడి పంట మొక్కల పెరుగుదలను, పూర్తిస్థాయి దిగుబడిని మరియు నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. ప్రస్తుతం సాంప్రదాయ పద్ధతిలో కూలీల ద్వారా చేతితో కలుపును నిర్మూలన అధిక ఖర్చుతో కూడుకున్న పని కావడంవలన కలుపు మందులతో కలుపును నియంత్రించ వచ్చును. కానీ కలుపు మందుల వాడకం ఎంతో జాగ్రత్తగా చేయాలి.

**అవగాహన లేకుండా సరైన కలుపు మందు సిఫారసు చేసిన మోతాదులో వాడకుంటే ప్రధాన పంట దెబ్బతిసే అవకాశం ఉంది.**

| పంట | కలుపుమందు | మోతాదు (ఒక ఎకరాకు) | కలుపుమందు వాడే సమయం | కలుపు మందు వాడే విధానం |
|---|---|---|---|---|
| వరి | బ్యూటాక్లోర్ | 1 లీటరు | పైరు నాటిన 3 నుండి 5 రోజుల లోపు | ఒక లీటరు కలుపు మందును 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పైరుపై చల్లాలి |
| | ప్రెటిలాక్లోర్ | 0.50 లీటరు | పైరు నాటిన 3 నుండి 5 రోజుల లోపు | అరలీటరు కలుపు మందును 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పైరుపై చల్లాలి |
| | ఆక్సడయార్జిల్ | 35 గ్రాములు | పైరు నాటిన 3 నుండి 5 రోజుల లోపు | 35 గ్రాముల పొడి మందును అరలీటరు నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పైరుపై చల్లాలి |
| | 2,4 - డి సోడియమ్ సాల్ట్ | 400 గ్రాములు | వరి నాటిన 25-30 రోజులకు | 400 గ్రాముల మందును 200 లీటర్ల నీటిలో కలిపి సాధ్యమైనంత వరకు కలుపు మీద పడేటట్లు పిచికారీ చేయాలి. |

| | | | | |
|---|---|---|---|---|
| **వేరుశనగ** | పెండిమిథాలిన్ | 1 లీటరు | విత్తిన 24-48 గంటలలోపు | ఒక లీటరు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి |
| | ఫ్లూక్లోరాలిన్ | 1 లీటరు | ఆఖరి దుక్కి తర్వాత మందును పిచికారి చేసి తర్వాత నేలలో గుంటకతో కలియ బెట్టి ఆ తర్వాత విత్తుకోవాలి. | ఒక లీటరు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి |
| | క్విజలోపాప్ ఇథైల్ (టర్గాసూపర్) | 0.50 లీటరు | విత్తిన 20-30 రోజులకు | అరలీటరు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి |
| **మొక్కజొన్న** | అట్రాజిన్ | 800 గ్రాములు | విత్తిన 24-48 గంటలలోపు | 800 గ్రాముల మందును 200 -250 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి |
| **చెఱుకు** | అట్రాజిన్ | 1.50 కిలోలు | నాటిన 48 గంటలలోపు | 1.50 కిలోగ్రాముల మందును 250 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి |
| **ప్రొద్దు తిరుగుడు** | పెండి మిథాలిన్ | 1 లీటరు | విత్తిన 24-48 గంటలలోపు | ఒక లీటరు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి |
| **కంది** | పెండి మిథాలిన్ | 1 లీటరు | విత్తిన 24-48 గంటలలోపు | ఒక లీటరు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి |

**రాస్ – కృషి విజ్ఞాన కేంద్రం**

**కరకంబాడి పోస్టు, రేణిగుంట మండలము, చిత్తూరు జిల్లా**

**ఫోన్ నెం. 0877-2240203**